17

# ఐగుప్తు: మేఘాలపై వేగంగా వచ్చిపడుతున్న తీర్పు

## (యెషయా 19)

19 నుండి 20 అధ్యాయాలు దేవుని తీర్పు ఐగుప్తు పై రావడం గూర్చి వివరిస్తున్నాయి. క్రీ.పూ. 8వ శతాబ్దం యూదా నాయకులంతా ఐగుప్తు పై పూర్తిగా ఆధారపడడానికి శోధించబడినవారు.[1] ముగింపు కాలానికి సమస్యలన్ని సరిచేసుకోవాలంటే అందరు సంధి సహవాసాలు చేసుకోవడంవల్ల సరి కావుగాని కేవలం ప్రభువుని నమ్ముకొని ఆధారపడడం వలననే సరి కాగలవని యెషయా మొత్తుకుంటున్నాడు.

### ఐగుప్తుపై దేవుని తీర్పు (19:1-15)

**అంతరంగిక పోరాటం (19:1-4)**

ఐగుప్తును గూర్చిన దేవోక్తి.
-యెహోవా వేగముగల మేఘము ఎక్కి ఐగుప్తునకు వచ్చుచున్నాడు
ఐగుప్తు విగ్రహములు ఆయన సన్నిధిని కలవరపడును
ఐగుప్తీయుల గుండె కరగుచున్నది
నేను ఐగుప్తీయులమీదికి ఐగుప్తీయులను రేపెదను
సహోదరులమీదికి సహోదరులు
పొరుగువారిమీదికి పొరుగువారు లేచుదురు
పట్టణముతో పట్టణము యుద్ధము చేయును
రాజ్యముతో రాజ్యము యుద్ధము చేయును
ఐగుప్తీయుల యొక్క శౌర్యము నశించును
వారి ఆలోచనశక్తిని నేను మాన్పి వేసెదను
కావున వారు విగ్రహములయొద్దకును గొణుగువారి యొద్దకును
కర్ణపిశాచిగలవారియొద్దకును సోదెగాండ్రయొద్దకును విచారింప వెళ్లుదురు.
నేను ఐగుప్తీయులను క్రూరమైన అధికారికి అప్పగించెదను
బలాత్కారుడైన రాజు వారి నేలును
అని **ప్రభువును** సైన్యములకధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

"యెహోవా వేగముగల మేఘము ఎక్కి ... వచ్చుచున్నాడు," అంటూ యెషయా ప్రారంభిస్తున్నాడు (1 వచనం). ఇదే విధమైన ఊహాత్మక ఉద్దేశాన్ని కీర్తనకారుడు వ్యక్తం చేస్తున్నాడు, "మేఘములను తనకు వాహనముగా చేసికొని గాలి రెక్కలమీద గమనము చేయుచున్నాడు" (104:3బి). పూర్వ కాలంలో ప్రజలు అలంకార ప్రాయంగా మాట్లాడడం అలవాటు చేసుకునేవారు, దేవుళ్ళు మేఘారూఢులై వస్తున్నారంటూ అలంకార ప్రాయంగ చెప్పేవారు. "ఐగుప్తు విగ్రహాలు ఆయన సముఖంలో వణకుచుండేవి" అంటూ ప్రవక్తలు చెప్పేవారు. "విగ్రహాలు" (*'elilim*) అనేవి "పనికిమాలిన" అనే మూలార్థంనుండి వాడబడింది.[2]

ఆ కాలంలో ఐగుప్తు అంతయు విగ్రహాలతో నింపివేయబడింది. బ్రిటీష్ దేశంలోని పురావస్తు శాఖ (మ్యూజియం) అధికారియైన I. E. S. EdwardS యిలా అంటున్నాడు, "ఐగుప్తీయులు వారివారి మతపరమైన ఆలోచనలో ఆచార వ్యవహారాల్లో ఎంతో అర్థాంతరంగా, సందిగ్ధంగా తడబడుతున్నారు. అంటూ వారికున్న దేవుళ్ళ సమూహాలను బట్టి చూస్తే అర్థమవుతుంది" అంటున్నాడు.[3] ఆయన డెబ్బై ఐదు ఐగుప్తు ప్రాముఖ్యమైన దేవుళ్ళ జాబితా ఒకటి తయారు చేసి గమనించినదేమంటే, ప్రతి దేవుడికి ఒక విగ్రహ రూపం ఉన్నదని స్పష్టంచేశాడు.[4]

ఆ విగ్రహారాధికులకు దేవుని సందేశమేమంటే, "నేను ఐగుప్తీయులమీదికి ఐగుప్తీయులను రేపెదను" (2 వచనం). ఆ రోజుల్లో ఐగుప్తు వ్యవహారాలు ఎలా ఉన్నాయో James Henry Breasted గారు యిలా వివరిస్తున్నారు:

> ఆ రోజుల్లో చెలామణి అయిన ఐగుప్తు అధికార ప్రభావాలు అడుగంటిపోయాయి. ఎంతగా దిగజారిపోయాయంటే హెర్మోపోలిస్ వరకు ఉన్న నది తీరాల్లోను పీఠభూమిలోను ఉన్న పట్టణాల్లోను ఎక్కడో ఒక దగ్గర స్వాతంత్ర ప్రతిపత్తిగల చిన్నచిన్న రాజులు లేక ప్రభువులు అనబడినవారు వెలసినారు. అలాంటి పద్దెనిమిది వంశాలను పరిచయం చేసుకోగల్గినాము, పేర్కొనగల్గినాము. రానురాను ఈ వంశాలు వారిలో వారికే అంతరంగిక కలహాలు చెలరేగడంవల్ల ఐగుప్తుకు సంబంధించిన పేరు ప్రతిష్టత మంటగల్సిపోయి ఆ రాజ్యమే రూపురేఖలు లేకుండపోయింది.[5]

ఈ పరిస్థితికి కారణాలెలా ఉన్నాయంటే, "ఐగుప్తీయులయొక్క శౌర్యము నశించును వారి ఆలోచనశక్తిని నేను మాన్పివేసెదను" (3 వచనం). ఈ అలజడి నిస్సహాయ స్థితివల్ల వారు సౌలు కాలములలో జరిగినట్టుగా, "కర్ణపిశాచుల దగ్గరకు, సోదెగాండ్రయొద్దకు, విగ్రహాల యొద్దకు" తిరుగుదురు (1 సమూయేలు 28:4-20).

ఆ తర్వాత ప్రభువిలా అన్నాడు, "నేను ఐగుప్తీయులను క్రూరమైన అధికారికి అప్పగించెదను" (4 వచనం). అలాంటప్పుడు అసలైన యజమాని యెవరో స్పష్టంగా తెలియదు. John Willis గారి అభిప్రాయ ప్రకారం ఆ నాయకులు అష్షూరు రాజైన సార్గన్ II (క్రీ.పూ. 711) అయినా అయ్యుండవచ్చు లేదా సన్హెరీబు (క్రీ.పూ. 701).[6] Homer Hailey గారు యిలా అంటున్నాడు, "4 వచనం ప్రకారం ప్రభువు ఒకేఒక నాయకుని గురించి మాత్రమే మాట్లాడుచున్నట్లున్నది. కాని యింకా ఆ దేశాన్ని పరిపాలించవలసిన క్రూరమైన పరాయి రాజులెందరోవున్నారు."[7]

### ఆర్థిక పతనము (19:5-10)

> సముద్రజలములు ఇంకిపోవును
> నదియును ఎండి పొడినేల యగును
> ఏటి పాయలును కంపుకొట్టును
> ఐగుప్తు కాలువలు ఇంకి యెండిపోవును
> రెల్లును తుంగలును వాడిపోవును.
> నైలునదీప్రాంతమున దాని తీరముననున్న బీడులును
> దానియొద్ద విత్తబడిన పైరంతయు ఎండి కొట్టుకొని
> పోయి కనబడక పోవును.
> జాలరులును దుఃఖించెదరు

నైలునదిలో గాలములు వేయువారందరు ప్రలాపించెదరు
జలములమీద వలలు వేయువారు కృశించిపోవుదురు
దువ్వెనతో దువ్వబడు జనుపనారపని చేయువారును
తెల్లని బట్టలు నేయువారును సిగ్గుపడుదురు.
రాజ్య స్తంభములు పడగొట్టబడును
కూలిపని చేయువారందరు మనోవ్యాధి పొందుదురు.

నైలు నదిలో నీరు అంతగా లేక పోవడంవల్ల దేశం ఆర్థిక స్థితికి దిగజారిన విషయాన్ని ఈ వాక్య భాగం ఎంతగానో వివరిస్తుంది (5, 6 వచనాలు). అక్కడ ప్రజల్లో వ్యవసాయ దార్లు జాలర్లు మరియు ఉన్ని దారం తయారు చేయువారు, నేతగాళ్ళు (7, 8, 9 వచనాలు) - వాళ్ళంతా ఎన్నెన్నో యిబ్బందులకు గురైనారు. ఐగుప్తు దేశమంతయు నైలునదిపై ఆధారపడి యున్నది. ప్రతి సంవత్సరం నైలునది పొంగిపొరలినప్పుడు అది ఎంతో మేలు కరంగావుండేది. కైరో సంవత్సరమంతటిలో రెండు అంగుళాల వర్షాపాతాన్ని కలిగియుండేది. ఐగుప్తు ప్రాంతమంతయు 90% యిసుక తిన్నెల, రాతినేల గుట్టలతో నిండుకొనియున్నది. John N. Oswalt ఈ విధంగా వ్యాఖ్యానిస్తున్నాడు, "నైలునది లేనట్లయితే అసలు ఐగుప్తు లేనేలేదు" అన్నాడు.[8]

"రాజ్య స్తంభములు పడగొట్టబడును" (9సి వచనం). ఈ వచనం ఐగుప్తు రాజులు పూజించిన విగ్రహాలు మరియు ఆయా ప్రముఖ నాయకులు ఆదేశమంతట స్థాపించిన శ్రేణులు దేవార్చన స్థలాలకు సూచనగాయున్నది. Homer Hailey గారు మరో రకమైన ఉద్దేశాన్ని వ్యక్తపర్చుకున్నాడు: "అతడు ఐగుప్తులోనున్న సూర్యదేవతాపట్టణములోని సూర్యప్రతిమలను విరుగగొట్టి ఐగుప్తు దేవతల గుళ్లను అగ్నిచేత కాల్చివేయును" (యిర్మీయా 43:13; ASV), లేదా "అవన్ని ఆ దేశం యొక్క పునాదులై యున్నాయి - మరియు దేశం యొక్క నమ్మకత, భక్తి శ్రద్ధలు, వరములు, మంచి సామార్థ్యం, మంచి ప్రజలను సూచిస్తుందికదా?"[9]

## రాజకీయ పతనము (19:11-15)

ఫరోయొక్క జ్ఞానులైన ఆలోచనకర్తలు
సోయను అధిపతులు కేవలము అవివేకులైరి.
ఆలోచనశక్తి పశుప్రాయమాయెను
నేను జ్ఞాని కుమారుడను పూర్వపు రాజుల కుమారుడనని
    ఫరోతో మీరెట్లు చెప్పుదురు?
నీ జ్ఞానులు ఏమైరి?
సైన్యములకధిపతియగు యెహోవా ఐగుప్తునుగూర్చి
    నిర్ణయించినదానిని వారు గ్రహించి నీతో చెప్పవలెను గదా?
సోయను అధిపతులు అవివేకులైరి
నోపు అధిపతులు మోసపోయిరి.
ఐగుప్తు గోత్ర నిర్వాహకులు అది మార్గము తప్పునట్లు చేసిరి
యెహోవా ఐగప్తుమీద మూర్ఖతగల ఆత్మను కమ్మరించియున్నాడు
మత్తుడు తన వాంతిలో తూలిపడునట్లు
ఐగుప్తును తన పని అంతటి విషయమై వారు తూలచేసియున్నారు
తలయైనను తోకయైనను కొమ్మయైనను రెల్లయినను

ఐగుప్తులో పని సాగింపువారెవరును లేరు.

"సోయను అధిపతులు కేవలము అవివేకులైరి" (11 వచనం). సోయను అనునది మెనెంజిలా సరసుకు దక్షణ తీరంలో మరియు ఈశాన్య ఐగుప్తు పీఠభూమి ప్రాంతంలో నిలిచియున్నది. ఈ పట్టణానికింకా యితర పేర్లు ఏమనగా తానిష్, అవారిష్ మరియు వాస్తవంగా రామసీస్ అని. ఇది హెబ్రోను తర్వాత ఏడు సంవత్సరములకు నిర్మించబడినది (సంఖ్యాకాండము 13:22). యాకోబు కుటుంబికులు ఐగుప్తుకు వెళ్ళినప్పుడు ఈ ప్రాతంలో జీవించారు (గోషెను) (ఆదికాండము 46:28-34).

ఐగుప్తు దేశం దాని జ్ఞానమును బట్టి ఎంతో ప్రసిద్ధి చెందియున్నది. 11 వచనం నుండి 15 వచనం వరకు గమనించినట్లయినచో "జ్ఞానము" అన్న పదానికి చేరువగా ఉన్న మాట మూడుసార్లు,[10] "సలహా" అనే మాట మూడుసార్లు, మరియు "అవివేకి" అంటూ రెండు పర్యాయాలు కనిపిస్తాయి. ప్రవక్త యిలా అంటున్నాడు, "సోయను అధిపతులు అవివేకులైరి" (13 వచనం). ఇక్కడ "అవివేకం" అనే మాట "మందం" అనే మూల పదంనుండి ఉద్భవిస్తుంది. ఐగుప్తు నాయకులు బహు తల బిరుసుగలవారు సుమా! ఫరోయొక్క సలహాదారులు సైతం బహు "అవివేకులు" దుష్టత్వంగల మనస్సుగలవారు. అలాంటివారు, "నేను జ్ఞాని కుమారుడనని" (11 వచనం) ఎలా చెప్పుకోగలరు? ఆయా ఐగుప్తు నాయకులను వారిని దారి మళ్ళించినారు (13, 14 వచనాలు). "యెహోవా ఐగప్తుమీద మూర్ఖతగల ఆత్మను కమ్మరించియున్నాడు" (14 వచనం). ఎవరైతే వారి వారి జ్ఞాన వివేచనల నిమిత్తమై దేవునిమీద ఆధారపడరో వారి అవివేకంలో వారు పట్టబడతారు. దారి మళ్ళించబడతారు (రోమీయులకు 1:18-32). పౌలు కూడ ఈ విషయంలో "తాము రక్షింపబడుటకై సత్యవిషయమైన ప్రేమను అవలంబింపకపోయిన వారిని" (2 థెస్సలొనీకయులకు 2:9) "దుర్నీతినిపుట్టించు మోసమును" హెచ్చరించాడు (2 థెస్సలొనీకయులకు 2:10). ఇంకా అతడిలా అన్నాడు, "ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాషగల వారందరును శిక్షావిధి పొందుటకై, అబద్ధమును నమ్మునట్లు మోసముచేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2 థెస్సలొనీకయులకు 2:11, 12). ఆ దినాల్లోని యెషయా ప్రేక్షకులు కూడ సొలొమోను చెప్పిన సూక్తులు పాటించియుండవచ్చు: "నేను జ్ఞానిని కదా అని నీవు అనుకొనవద్దు యెహోవాయందు భయభక్తులుగలిగి చెడుతనము విడిచిపెట్టుము" (సామెతలు 3:7).

14వ వచనంలో వివరించబడిన దయనీయ స్థితిని బట్టి "ఐగుప్తులో యిక పనియుండదు" అనే మాట మిగిలిపోయింది. ఆ దేశం ఏ మంచిగాని, మంచిది అంటూ అభినందింపదగినది యిక ఏదియు జరుగనే జరుగదు (15 వచనం).

## సైన్యములకధిపతియగు ప్రభువు యొక్క ప్రణాళిక (19:16-25)

ఐదు చిన్న చిన్న పేరగ్రాఫులల్లో ప్రతిసారి "ఆ దినమున" అనే పదాల ద్వారా **ప్రభువు** ఐగుప్తు పట్ల తన ప్రణాళికను వెల్లడిచేస్తున్నాడు. అది ఐగుప్తు పై తీర్పు మొదలుకొని, ఐగుప్తునకును, చివరకు ప్రపంచానికి దేవుడు విమోచన ప్రసాదించును అనునటువంటి వాగ్దానాలతో నిండుకొనివుంది.

## ఐగుప్తీయులు భయకంపితులైనారు (19:16, 17)

> ఆ దినమున ఐగుప్తీయులు స్త్రీలవంటివారగుదురు. సైన్యములకధిపతియగు యెహోవా వారిపైన తన చెయ్యి ఆడించును. ఆడుచుండు ఆయన చెయ్యి చూచి వారు వణకి భయపడుదురు. యూదా దేశము ఐగుప్తునకు భయంకరమగును తమకు విరోధముగా సైన్యములకధిపతియగు యెహోవా ఉద్దేశించిన దానినిబట్టి ఒకడు ప్రస్తాపించినయెడల ఐగుప్తీయులు వణకుదురు.

"వణకుట," "భయకంపితులగుట," మరియు "మరణానంతర భయం" (16, 17 వచనాలు) పరిస్థితులగుండా ఐగుప్తీయులు వెళతారు. దుష్టత్వంచేసే ప్రతివారి మీద దేవుని ఉగ్రత తప్పక దిగివస్తుంది. "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీయులకు 10:31).

## యెహోవా వారమని ఐగుప్తీయులు ప్రమాణము చేయుట (19:18)

> ఆ దినమున కనానుభాషతో మాటలాడుచు యెహోవా వారమని ప్రమాణముచేయు అయిదు పట్టణములు ఐగుప్తు దేశములో ఉండును, వాటిలో ఒకటి నాశనపురము.

Homer Hailey గారు యిలా అంటున్నాడు, "*ఐదు* అనే సంఖ్యను ఒక చిన్న సంఖ్యను సూచిస్తుందని అర్థం చేసుకోవడం మంచిది" అంతే గాని ఐదు పట్టణాలను కనుగొనుట అంత ప్రాముఖ్యమైనదికాదు. ఇంకా అతడిలా అన్నాడు, "కానాను యొక్క భాష" అంతాకూడ వాణిజ్యంచేసే ప్రజల వ్యవహారిక భాషగా కనిపిస్తుంది.[11]

## ఐగుప్తీయులు యెహోవాను ఆరాధించుట (19:19–22)

19వ వచనంనుండి 22 వచనం వరకు ఎంతో ప్రాముఖ్యమైన ప్రవచం. ఈ ఐగుప్తీయులు ప్రభువును ఆరాధించడానికి ఎప్పుడు తిరిగినారు? కొందరి అభిప్రాయమేమంటే, ఈ వచనాలు మెస్సీయను సూచిస్తున్నాయని, త్వరలో రానైయున్న యేసును గూర్చి సూచిస్తున్నాయని.[12] కొందరేమో క్రీస్తు రాకకు ముందు జరుగబోయే సూచనలు అంటున్నారు.[13] మహా గొప్ప చక్రవర్తి అలెగ్జాండర్ తర్వాత కాలంలో కూడ ఐగుప్తులో అనేకులైన యూదులు యింకావున్నారు (అది క్రీ.పూ. నాల్గవ శతాబ్దం). ఇశ్రాయేలు దేవుని ప్రభావం ఆ కాలంలో ఐగుప్తులో యింతా అంతాకాదు. మెస్సీయా యొక్క సందేశానికి దీనితో ద్వారాలు తెరువబడింది. యిక ఆ వాక్యభాగ సందేశం కూడ అదే.

> ఆ దినమున ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును
> దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక స్తంభమును ఉండును
> అది ఐగుప్తుదేశములో సైన్యములకధిపతియగు యెహోవాకు సూచనగాను సాక్ష్యార్థముగాను ఉండును. బాధకులను గూర్చి వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన వారి నిమిత్తము శూరుడైన యొక రక్షకుని పంపును అతడు వారిని విమోచించును. ఐగుప్తీయులు తెలికొనునట్లు యెహోవా తన్ను వెల్లడిపరచుకొనును ఆ దినమున ఐగుప్తీయులు యెహోవాను తెలిసి కొందురు వారు బలి నైవేద్యముల నర్పించి ఆయనను సేవించెదరు. యెహోవాకు మ్రొక్కు కొనెదరు. తాము చేసికొనిన మ్రొక్కుబడులను చెల్లించెదరు. యెహోవా వారిని కొట్టును స్వస్థపరచవలెనని ఐగుప్తీయులను కొట్టును వారు యెహోవావైపు తిరుగగా ఆయన

వారి ప్రార్థన నంగీకరించి వారిని స్వస్థపరచును.

"యెహోవాకు ఒక బలిపీఠమును" (19 వచనం) అది ఆరాధనకు ఆస్కారమైనది. "యెహోవాకు ఒక స్తంభము" ఈ సందర్భానికి ఒక ప్రాముఖ్యమైనదిగా స్థాపించబడింది.[14]

"రక్షకుడు" మరియు "శూరుడు" (20 వచనం), ఈ రెండు పదాలు NASB అనే తర్జుమాలో పెద్దక్షరాలుగా ప్రత్యేకించబడి దైవత్వాన్ని సూచిస్తున్నాయి: ఈ వచనాన్ని మెస్సీయాకు సంబంధించినదిగా మనం అర్థం చేసుకున్నట్లయితే అది యిర్మీయా "శూరుడు" అని ప్రభువును గురించి ప్రస్తావించినదానికి సరిగ్గా సరిపోతుంది (యిర్మీయా 20:11).

"ఐగుప్తీయులు తెలిసికొనునట్లు యెహోవా తన్ను వెల్లడిపరచుకొనును. ఆ దినమున ఐగుప్తీయులు యెహోవాను తెలిసికొందురు. వారు బలి నైవేద్యముల నర్పించి ఆయనను సేవించెదరు. యెహోవాకు మ్రొక్కు కొనెదరు. తాము చేసికొనిన మ్రొక్కుబడులను చెల్లించెదరు" (21 వచనం). "తెలిసికొనుట" అనే మాట "తెలిసికొను" అనే దానికి హెబ్రీ మాట *yadá* అని ఉంది అంటే ఎంతో "సన్నిహితపరిజ్ఞానం" అని అర్థం. "ఆరాధన," "అర్పణ," "బల్యర్పణ," "ప్రతిజ్ఞ" అన్ని కూడ నిబంధనా పదాలు. దేవుడు ఐగుప్తీయులను శిక్షించుటకు నిర్ణయించుకున్నాడు కాని "స్వస్థపరచుటకు ఐగుప్తీయులను కొట్టును," "వారు యెహోవా వైపు తిరుగుట" అనేది ఆయన ఉద్దేశం (22 వచనం) ప్రతివారు మారుమనస్సుపొందాలనే దేవుడు వారిని శిక్షిస్తుంటాడు (హెబ్రీయులకు 12:5-11).

Homer Hailey గారు యిలా అన్నాడు, "ఈ ప్రవచనం దాని నెరవేర్పు నిమిత్తమై అనగా మెస్సీయాతోనే నెరవేరాలని చూస్తుంది."[15]

## ఆరాధనకు ఎలాంటి అటంకాలు లేకపోవుట (19:23)

> "ఆ దినమున ఐగుప్తునుండి అష్షూరుకు రాజమార్గమేర్పడును. అష్షూరీయులు ఐగుప్తునకును ఐగుప్తీయులు అష్షూరునకును వచ్చుచు పోవుచునుందురు. ఐగుప్తీయులును అష్షూరీయులును యెహోవాను సేవించెదరు."

"రాజమార్గము" అను మాట యెషయాలో ఒక అలంకార రూపకంగా వాడబడింది అనగా వ్యతిరేకంగాగాని ఏర్పాటుకుగాని ఎలాంటి ఆస్కారానికి చోటు యివ్వకుండ ఉండుట కోసం.[16] గతంలో అష్షూరు వారికి, మరియు ఐగుప్తువారి మధ్యవున్న వైషమ్యాలు తొలగి పోతాయి.

## ప్రభువుతో ఐక్యత (19:24, 25)

> ఆ దినమున ఐగుప్తు అష్షూరీయుతోకూడ ఇశ్రాయేలు మూడవ జనమై భూమిమీద ఆశీర్వాద కారణముగ ఉండును. సైన్యములకధిపతియగు యెహోవా – నా జనమైన ఐగుప్తీయులారా, నా చేతుల పనియైన అష్షూరీయులారా, నా స్వాస్థ్యమైన ఇశ్రాయేలీయులారా, మీరు ఆశీర్వదింపబడుదురని చెప్పి వారిని ఆశీర్వదించును.

ఇశ్రాయేలుకు, అష్షూరుతోను, ఐగుప్తుతోను కలిగిన సమైక్యత "భూమి మీద గొప్ప ఆశీర్వాద కారణంగా" నిలిచియుంటుంది (24 వచనం). "నా జనులు," "నా చేతిపని," "నా స్వస్థ్యము" అనే మాటలు 25వ వచనంలో ఎంతమనోహరంగా వివరించబడిందో

గమినించవచ్చు. వారంతా దేవునికి, దేవుని ప్రజలకు శత్రువులు సుమా! ఈలాంటి సభ్యత ఎప్పుడు సంభవిస్తుందంటే అన్ని అడ్డంకులు అపోహలు తొలగిపోయినప్పుడు మాత్రమే.

దేవునితో మన సభ్యత ఎప్పుడు ఏర్పడుతుందంటే క్రీస్తుతో ఏకమయినప్పుడు, "ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను" (ఎఫెసీయులకు 2:14). ఆయనయందు, "ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు" (గలతీయులకు 3:28). "దేవుని ఇశ్రాయేలుగా" మనుష్యులంతా మారినప్పుడు (గలతీయులకు 6:16). Paul Butler గారిలా అంటున్నాడు, "ఈ ప్రవచనం చివరకు నెరవేరుతుంది కాబట్టి అది మెస్సీయా ప్రవచనంగా గ్రహించవచ్చు" అది "క్రీస్తుతో, సంఘముతో ముడిపడివుంది."[17]

J. Alec Motyer గారిలా వ్రాస్తున్నారు,

> ఇశ్రాయేలును, ఐగుప్తును, అష్షూరును ఒకేతాటి మీదికి తీసుకొని రాబడతారు అనేది ఎంతో అర్థవంతంగా ఉంటుంది అన్న సంగతి ఫలానప్పుడు అని యెషయాకు నిశ్చయతలేదు. ఐగుప్తు అష్షూరు నమ్మకమైనప్పుడు ప్రపంచంలోని శక్తిగల రాజ్యాలన్ని దేవుని ప్రజలుగా సమైక్యమైనారు అనే నానుడి లోకంలో ప్రసిద్ధిగలది. కాని ఆ సమయం చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయబడగలదు.[18]

---

సూచనలు

[1]దీనికి సంబంధించిన వాక్యాలను యెషయా 30:1–5 మరియు 31:1–3లో చూడు. [2]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 47. [3]I. E. S. Edwards, *A General Introductory Guide to the Egyptian Collections in the British Museum* (London: Trustees of the British Museum, 1964), 112. [4]Ibid., 135-40. [5]James Henry Breasted, *A History of Egypt* (New York: Bantam Books, 1964), 448. [6]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 235. [7]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 162. [8]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 368. [9]Hailey, 162. [10]హెబ్రీ పదమైన *ya'ats*ను "ఆలోచన" మరియు "సలహాదారులు" అని 11వ వచనములో మరియు 12వ వచనములో "ఉద్దేశించబడెను" అని తర్జుమా చేయబడెను.

[11]Hailey, 165-66. [12]Ibid., 169. Good sources for study on this matter include Terry Briley, *Isaiah*, vol. 1, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2000), 211; Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 39-40; James Burton Cofffman and Thelma B. Coffman, *Commentary on Isaiah*, James Burton Coffman Commentaries, The Major Prophets, vol. 1 (Abilene, Tex.: ACU Press, 1990), 178. [13]Willis, 241. [14]ఆదికాండము 28:18–22; 31–51, 52; 2 రాజులు 23:3.[15]Hailey, 169. [16]11:16; 35:8; 40:3; 62:10 చూడు. [17]Paul T. Butler, *Isaiah,* vol. 1, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1975), 277. [18]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 170, n. 1.

## ❖❖❖ దేవుడు ఎప్పుడు తీర్పు తీర్చుతాడు ❖❖❖
## (19:1–15)

ఐగుప్తు దేవుని తీర్పులోనికి వస్తుంది. ఇంతగొప్ప దేశం దేవుని ఉగ్రతకిందికి వస్తుంది. మేఘారూడుడైన దేవుడు ఐగుప్తు మీదికి వస్తున్నాడు, ఆయన రాకను ఆటంకపరచువారెవ్వరు లేరు. దేవుని ఉగ్రత తీర్పును తప్పించుకోని దేశంలా ఐగుప్తు మనకు సూచనగా కనిపిస్తుంది.

*దేవుడు తన తీర్పును అమలుచేయడానికి పూనుకున్నాడంటే, ఏ తప్పుడు దేవుళ్ళూ దాన్ని రక్షించలేరు.* "యెహోవా వేగముగల మేఘము ఎక్కి ఐగుప్తునకు వచ్చుచున్నాడు ఐగుప్తు విగ్రహములు ఆయన సన్నిధిని కలవరపడును. ఐగుప్తీయుల గుండె కరగుచున్నది" (1 వచనం). ఐగుప్తు అంతా దేవుళ్ళమయం. దేవుని సృష్టిని, ఆయా సృష్టి జాలాన్ని ప్రజలు ఆరాధిస్తున్నారు, దాంట్లో సూర్యుడు, నైలునది, కప్పలు, పశువులు మొదలైనవి. ఈ దేవుళ్ళ సమూహం యుద్ధాల్లో, నిజ దేవుడే తాను నిజమైన దేవుడనని, సృష్టికర్త సృష్టినిర్వాహకుడనని ఋజువు చేసుకుంటాడు.

*దేవుడే గనక తన తీర్పును తీసికొనివచ్చాడంటే ఏలాంటి భౌతిక సంబంధమైన ఆశీర్వాదాలు మరేయితర శక్తి సామర్థ్యాలు విడుదల చేయలేవు సుమా!* ఇక్కడ ప్రవచనం ఏమి చెబుతుందంటే సమాజంలోవున్న ఐగుప్తుకున్న ధనరాసులు ఐశ్వర్య ఘనతలు దేవుని దాచియుంచిన లేక దేవుని నిక్షేపాలముందు సాటిగా లేదు. ప్రవచనం ఏమి చెబుతుందంటే రాజ్య స్తంభములు పగులగొట్టబడును, కూలి పనిచేయువారు మనోవ్యాధిపొందుదురు (8–10 వచనాలు). శూరులు, శక్తిమంతులు, ఐశ్వర్యవంతులు సైతం తప్పించుకోలేరు, క్షమించబడరు, వారందరూ దేవునికి లెక్క అప్పజెప్పాలి.

*దేవుడు తన తీర్పుతో ఈ లోకాన్ని దరిస్తే. మానవ జ్ఞానము మటుమాయమైపోతుంది, ఎంత తెలివి వివేచనాలున్నా మానవులు తప్పించుకోలేరు సుమా!* ఫరోకున్న అత్యంత వివేచనగల ఆలోచనకర్తలు సైతం పనికిమాలిన సలహాలు యివ్వడం మొదలెట్టారని యెషయా ప్రకటించాడు, వెల్లడిచేశాడు: సోయను అధిపతులు కేవలము అవివేకులైరి. నోఫు అధిపతులు మోసపోయిరి. ఐగుప్తు తప్పుదోవపట్టించబడినది (11–13 వచనాలు). ఐగుప్తులోని మహామేధావులైన నాయకులు మహా గొప్ప జ్ఞానవంతులు పెద్దలు దేవుడు వారితో వ్యవహరిస్తుంటే ఘనులైన నిస్సహాయులైనారు.

దేవుడు ఎలాంటి పతనాన్ని తీర్పును తీసుకొనివస్తాడో అనేదాని గురించి ఎంతో వివరణాత్మక పరిభాషలో వర్ణించబడింది. ఐగుప్తు సేనలు, బలగాలు, శక్తి సామర్థ్యాలు ఒక స్త్రీలాంటి నిస్సహాయస్థితికి దిగిపోతాయి. వారు మత్తుగా త్రాగిన వారివలె తూలిపడతారు. సైన్యములకు అధిపతియైన యెహోవా తన చెయ్యి ఆడించుట చూచి వారు భయముతో వణికెదరు.

మనము కూడ దేవునితో ఎదురాడుచున్నామన్న సత్యాన్ని గ్రహిద్దాం. ఆయనతో

మన సమావేశాన్ని ఎవరూ, ఏది ఆటంకపరచదు. మనం మానవ నిర్మిత దేవుళ్ళను నమ్మరాదు, మనిషియొక్క డబ్బు, మనిషి గొప్పతనం మీద లేదా లోక పరిజ్ఞానం మీదగాని ఆధారపడకూడదు. క్రీస్తు ద్వారా దేవుని కృపలో దాచబడినవారు మాత్రమే త్వరలో వారి సృష్టికర్తను కలుసుకొనే దినాన సంతోషించి ఉల్లసిస్తారు.